# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 248 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 5 మే 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




**మమతా బెనర్జీకి షాక్..**

భవానీపూర్‌లో ఓటమి 2లో..



తమిళనాడు సీఎం 2లో..

**స్టాలిన్ ఓటమి**

# తమిళనాడులో 'హంగ్'- బంగాల్‌లో 'బీజేపీ' హవా

## ఐదు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు!... నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం



**న్యూఢిల్లీ, మే 4 (నమస్తే ఉదయం)**

యావత్ దేశమంతా ఎంతో ఉత్కంఠత రేపిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. అసోం, పుదుచ్చేరిలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాలకే ఓటర్లు పట్టం కట్టారు. ఇక తమిళనాడు, కేరళ, బంగాల్‌లో మాత్రం ఓటర్లు అనూహ్య తీర్పులిచ్చారు. ముఖ్యంగా బంగాల్, తమిళనాడు ఫలితాలు ఆసక్తి కలిగించాయి. మరి ఏ రాష్ట్రంలో ఏ పార్టీ ఎన్నెన్ని స్థానాలల్ల నెగ్గిందంటే?

**అసోంలో బీజేపీ హవా**

అసోంలో బీజేబీ హవా కొనసాగింది. ఇక్కడ బీజేపీకి వరుసగా మూడోసారి పట్టంకట్టారు. ఈ రాష్ట్రంలో 126 స్థానాలకుగాను 102 సీట్లలో ఎన్డీఏ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ జాలూక్‌బారీ స్థానంలో 89434 భారీ మెజార్టీతో నెగ్గారు. ఇక్కడ కాంగ్రెస్ మరోసారి విఫలమైంది. 21 సీట్ల వద్ద ఆగిపోయింది.

**పుదుచ్చేరి ఎన్‌డీఏదే**

పుదుచ్చేరిని ఎన్‌డీఏ కూటమి మళ్లీ దక్కించుకుంది. పుదుచ్చేరిలో 30 సీట్లకు గాను 18 సీట్లలో ఎన్‌డీఏ అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ కూటమి 6 సీట్లు మాత్రమే దక్కించుకుంది. ఇక్కడ టీవీకే పార్టీకి 3, ఇతరులకు 3 సీట్లు వచ్చాయి.

**తమిళనాడులో హంగ్!**

తమిళనాడులో హంగ్ ఏర్పడింది. 234 సీట్లకు గాను ..మిగతా 2లో






# సరిలేరు నీకెవ్వరూ... సబితమ్మ

**నేడు సబితా ఇంద్రారెడ్డి జన్మదినం... భర్త అకాలమరణంతో రాజకీయ ప్రవేశం... ఓటమి ఏరుగని నేత గా ప్రత్యేకత.**

**రాష్ట్ర తొలి మహిళా హోం మంత్రిగా రికార్డు... బాధ్యతలు, అభివృద్ధిలో తనదైన ముద్ర... సబితా ఇంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం**

**మే 5 ( నమస్తే ఉదయం )**



సబితా ఇంద్రారెడ్డి ఈ పేరు అంటేనే రాష్ట్ర ప్రజలందరికి సూపరిచితమైన పేరు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తనదైన ముద్ర వేసుకున్న మహా నాయకురాలు. భర్త అకాలమరణం తో రాజకీయ ప్రవేశం చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర తొలి మహిళ హోం మంత్రి గా రికార్డు సృష్టించారు. నేటికి ఆరుపదుల వయస్సు దాటినా రెండున్నర దశబ్దాల రాజకీయ అనుభవంతో ఏ పదవి వచ్చిన, ఏ బాధ్యత ఇచ్చిన మొక్కవోని దీక్షతో అ పదవి, బాధ్యతలు విజయవంతంగా పూర్తి చేసిన ధీరా మహిళా నాయకురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, తనకు తానే సాటిగా నిలిచినా సబితమ్మ పై నమస్తే ఉదయం ప్రత్యేక కథనం.

**రాజకీయ ప్రవేశం... ఓటమి ఎరుగని నేపత్యం....**



రాష్ట్ర మాజీ మంత్రి ఇంద్రారెడ్డి 2000 సంవత్సరంలో రోడ్డు ప్రమాదంలో మరణించారు. భర్త అకాల మరణంతో సబితా ఇంద్రారెడ్డి రాజకీయ ప్రవేశం చేశారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి రాష్టం లో తెలుగుదేశం ప్రభుత్వం వున్నా ప్రతీ పక్ష కాంగ్రెస్ పార్టీ తరపున చేవెళ్ల నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు. తధనంతరం 2004 జరిగిన సాధారణ ఎన్నికలో 16000 భారీ మెజారిటీ తో గెలిచి విజయాడంకా ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2009 లో జరిగిన నియోజకవర్గాల పునరవిభజనములో భాగంగా అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక



పరిస్థితులలో సబితా ఇంద్రారెడ్డి నూతనంగా ఏర్పడిన మహేశ్వరం నియోజకవర్గం నుంచి పోటీ చేసి 2009 లోను తన విజయన్ని కొనసాగించారు. అయితే 2014 లో జరిగిన సాధారణ ఎన్నికలో సబితా ఇంద్రారెడ్డి పోటీ చేయలేదు. కారణం అప్పటి ప్రదేశ్ కాంగ్రెస్ లో ఒక కుటుంబం లో ఒక్కరికే సీటు ( టికెట్ ) అనే నిబంధన పెట్టడంతో తన కుమారుడు కార్తీక్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు కోసం తను త్యాగం చేసి కుమారుడు కార్తీక్ రెడ్డి కి ఎంపీ టికెట్ ఇప్పించుకున్నారు. ఎమ్మెల్యే గా పోటీ చేయకున్నా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకోవడమే దినచర్య పెట్టుకున్న సబితా ఇంద్రారెడ్డి 2018లో జరిగిన సాధారణ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా మళ్ళీ భరిలో నిలిచి తన విజయాడంకాను మరోసారి మ్రో గించారు. అయితే 2019 లో ప్రత్యేక కారనాలా వలన కాంగ్రెస్ పార్టీని వీడిన సబితా ఇంద్రారెడ్డి 2019 అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సమక్షంలో టి ఆర్ ఎస్ లో చేరారు. తధనంతరం మొన్న 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలో అదే మహేశ్వరం నియోజకవర్గం నుంచి బి ఆర్ ఎస్ అభ్యర్తిగా నిలిచి భారీ విజయం సాధించారు. 2000,2004 లో చేవెళ్ల ఎమ్మెల్యే గా 2009, 2018, 2023 మహేశ్వరం ఎమ్మెల్యే గా ఓటమి ఏరుగని నేత గా నేటికి కొనసాగుతున్నారు సబితా ఇంద్రారెడ్డి.

**ప్రమాణ స్వీకరాలు.... పదవులు...**

ఉప ఎన్నికల అనంతరం ఉమ్మడి ఆంధ్రపదేశ్ రాష్టం లో 2004 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ మహా నేత వై. ఎస్ రాజశేఖర్ రెడ్డి నెత్రుత్వంలో రాష్టం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పడింది. రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రి గా ఏర్పడిన రాష్ట్ర క్యాబినెట్ లో సబితా ఇంద్ర రెడ్డి కి చోటు దక్కింది. ఉమ్మడి రాష్ట్ర గనులు ఒ భూగర్భ వనరుల శాఖ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చెప్పట్టిన అనతికాలంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం 2009 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలో మరో సారి రాష్టంలో వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వచ్చింది. రాజశేఖర్ రెడ్డి రెండవ ప్రభుత్వం లో సబితా ఇంద్ర రెడ్డి కి రికార్డు స్థాయి పదవి వరించింది అదే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి మహిళా హోం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి చరిత్ర సృష్టించారు.



చేవెళ్ల చెల్లెమ్మ గా సూపరిచితురాలైన సబితా ఇంద్రారెడ్డి రాష్టంతో పాటు దేశం మొత్తం చర్చించుకునే స్థాయికి చేరుకున్నారు. అయితే సబితా రెడ్డి హోం మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే రాష్టం ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందారు. అనంతరం ముఖ్య మంత్రి గా కొనిజేటి రోషయ్య రాష్ట్ర ముఖ్య మంత్రి గా బాధ్యతలు చేపట్టిన క్యాబినెట్ లో మరోసారి సబితా ఇంద్రారెడ్డి హోం మినిస్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. రోషయ్య ప్రభుత్వం ఏర్పడినన కొద్దీ రోజులకే రోషయ్య ముఖ్య మంత్రి పదవి వీడాల్సి రావడం తో రాష్ట్ర ముఖ్య మంత్రి గా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి క్యాబినెట్లో సైతం సబితా ఇంద్రారెడ్డి హోం మంత్రిగా మళ్ళీ ప్రమాణ స్వీకారం చేశారు.ఒకే పర్యాయం ప్రభుత్వం లో మూడు సార్లు హోం మినిస్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రిగా రికార్డు సృష్టించారు. తధనంతరం ఏర్పడిన ప్రత్యేక పరిస్థితులలో సబితా రెడ్డి 2019 లో కాంగ్రెస్ పార్టీని వీడి టి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. టి ఆర్ ఎస్ లో చేరిన సబితా రెడ్డికి



**కొట్ల. చంద్రకాంత్ సీనియర్ రిపోర్టర్**

కె సి ఆర్ ప్రభుత్వం పెద్ద పీట వేసింది. కె సి ఆర్ క్యేబినెట్లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుతం ప్రతి పక్షంలో ఎమ్మెల్యే గా వున్నా సబితా ఇంద్రారెడ్డి కి బి ఆర్ ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొనసాగుతున్నారు.

**ప్రత్యేకతలు... తనదైన ముద్ర.....**

2004 లో రాష్ట్ర మంత్రి గా బాధ్యతలు చేపట్టిన సబితా ఇంద్రారెడ్డి పాలనపై పట్టు సాధించారు. తను గెలిచినా చేవెళ్ల, మహేశ్వరం నియోజకవర్గలతో పాటు రంగారెడ్డి జిల్లా మొత్తం వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేశారు. ప్రధానంగా మొదట ప్రాతినిత్యం వహించిన చేవెళ్ల నియోజకవర్గం ను ముందు చూపుతో అభివృద్ధి చేశారు. నియోజకవర్గం లోని రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలు పట్టణాలు గా మారి జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, హైటెక్ సిటీ లతో సమానంగా పోటీ పడుతున్నాయంటే ఈ ప్రాంతాలలో సబితా రెడ్డి అప్పుడు నాటిన అభివృద్ధి పాలలే నేడు హైటేక్ సీటీ ని తలదన్ను తున్నాయి. ప్రధానంగా రాజీవ్ గాంధీ అంతర్ జాతీయ విమానశ్రయం, పి వి ఎన్ ఆర్ ప్లై ఓవర్, ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఇలా ముందు చూపుతో ఈ ప్రాంతాని అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కె దక్కుతుంది.



**రాష్ట్ర హోంశాఖ మంత్రిగా.......**

2009 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి మహిళ హోం మినిస్టర్ గా బాధ్యతలు చేపట్టిన సబితా ఇంద్రారెడ్డి ఎన్నో సమస్కారణలు చేశారు. ప్రధానంగా మహిళల భద్రత కోసం మహిళ మంత్రిగా షీ టీమ్ కి పునాది వేసి ప్రత్యేక పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. దయాల్ 100 వ్యవస్థ ను బలోపేతం చేయడంలో ప్రత్యేక కృషి చేశారు. రాష్టం లో నూతనం గా ఎన్నో పోలీస్ స్టేషన్ లను మంజూరు చేసిన ఘనత సబితా ఇంద్రారెడ్డికే దక్కుతుంది.

**విద్య శాఖమంత్రి గా.......**

టి ఆర్ ఎస్ హయం లో ఏర్పడిన కె సి ఆర్ ప్రవుత్వం లో సబితా ఇంద్రారెడ్డి 2019 నుంచి 2023 వరకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గా పనిచేశారు. తనకు వున్నా అపార అనుభవంతో విద్యా శాఖ లో ప్రక్షాళన చేశారు. ప్రధానంగా మన ఊరు.... మన భడి కార్యక్రమం చేపట్టి గ్రామ గ్రామాన ప్రతి బాలురు చదువుకునేలా చేశారు. రాష్టంలో దాదాపుగా వున్నా 9000 ప్రభుత్వ పాఠశాలలో వేలాది కోట్లతో ఆధునికరణ పనులు చేపట్టారు. దిన దినానికి పెరుగుతున్న ఆదినికరణలో



భాగంగా ప్రపంచం తో పోటీ పడేలా డిజిటల్ క్లోస్ రూమ్స్ ఏర్పాటు చేసి విద్యార్థలకు ఆధునిక విద్యను అందించడంలో తన వంతు పాత్ర పోసించారు. ఉమ్మడి రాష్టం లో ప్రధాన సమస్య గా మారినా టాయిలెట్స్ ( మూత్ర శాలల )లను ఆధునికరించారు. ప్రధానంగా తెలంగాణ రాష్టంలో ఏస్సి, ఏష్టి, బీసీ విద్యార్థులు చదువుకునే గురుకులాలు సంఖ్య ను పెంచి వారికీ శాశ్వత భవనాలు నిర్మించిన ఘనత సబితా రెడ్డికే దక్కింది. ముఖ్యంగా కరోనా మహమ్మారి రాష్టంలో విజరుంబిస్తున్న సమయంలో టి-షాట్ ద్వారా డిజిటల్ పాఠాలు నిర్వహించి విద్యార్థులు నష్ట పోకుండా చేశారు. అదే సమయంలో పరీక్షలు లేకుండానే విద్యార్థిలను ప్రమోట్ చేసి పై తరగతులు చదివేల అందరిని పాస్ చేశారు.



పి సబితా ఇంద్రారెడ్డి



టి ప్రకాష్ గౌడ్

## నేడు రాజేంద్రనగర్, మహేశ్వరం ఎమ్మెల్యేల జన్మదిన వేడుకలు

**బుద్వేల్, మే 4 (నమస్తే ఉదయం):**

ఈ నెల 5వ తేదీన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ జన్మదినం సందర్బంగా ఉదయం 8 గంటలకు మైలార్ దేవుపల్లిలోని ప్రకాశ్ గౌడ్ నివాసంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా, టి రాము గౌడ్, బాస శ్రీనివాస్, బి గట్టయ్య లు ఓ ప్రకటన లో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రకాశ్ గౌడ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదాన శిఖిరాన్ని విజయవంతం చేయాలన్నారు. తలసేమియ రోగులకు ఈ రక్తదానం చేయడం జరుగుతుందన్నారు. తలసేమియ సికిల్ సెల్ సోసైటీ కి చెందిన డాక్టర్లచే రక్తదానం చేయడం జరుగుతుందన్నారు.

**మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు :**

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకల ను ఈ నెల 5వ తేదీన శ్రీనగర్ కాలనీలోని ఆమె నివాసంలో ఘనంగా నిర్వహించనున్నట్లు రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల బీఆర్ఎస్ నాయకులు ఎర్రాళ్ల యాదయ్య, గుమ్మడి కుమార్ లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి సబితా ఇంద్రారెడ్డి చేత కేక్ కట్ చేయించడం జరుగుతుం దన్నారు.

## తమిళనాడులో 'హంగ్'- బంగాల్‌లో 'బీజేపీ' హవా

**మొదటి పేజీ తరువాయి...**

105 సీట్లలో విజయ్ పార్టీ విజయం సాధించింది. మరో 2 స్థానాల్లో టీవీకే ఆధిక్యంలో కొనసాగుతోంది. 74 స్థానాల్లో డీఎంకే, 52 స్థానాల్లో అన్నాడీఎంకే విజయం సాధించింది. కాగా, 234 సీట్లు ఉన్న తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుకు మేజిక్ ఫిగర్ 118. అయితే విజయ్ టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించింది. కానీ ప్రభుత్వం ఏర్పాటుకు ఇంకా 11 సీట్లు తక్కువయ్యాయి. దీంతో ఆ పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకుంటుందో అని ఉత్కంఠ నెలకొంది.

**కేరళలో కాంగ్రెస్ కూటమి!**

కేరళలో యూడీఎఫ్ ఘన విజయం సాధించింది. 140 సీట్లకు గాను 102 స్థానాల్లో యూడీఎఫ్ గెలుపొంది. ఎల్‌డీఎఫ్ 35 స్థానాలకే పరిమితమైంది. గత ఎన్నికల్లో (2021) ఖాతా తెరవని బీజేపీ ఈసారి మూడు స్థానాల్లో నెగ్గింది.

**బంగాల్‌లో బీజేబీ హవా!**

దేశమంతా ఉత్కంఠ రేపిన బంగాల్‌లో అధికార టీఎంసీకి బీజేపీ షాకిచ్చింది. ఈ ఎన్నికల్లో బీజేపీ గ్రాండ్ విక్టరీ కొట్టింది. మూడింట రెండొంతులకు పైగా స్థానాల్లో గెలుపొంది సరికొత్త చరిత్ర సృష్టించింది. 206 స్థానాల్లో గెలిచి, మరో 2 స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో కొనసాగుతోంది. 77 స్థానాల్లో గెలిచిన టీఎంసీ మరో 2 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ 2 సీట్లకే పరిమితమైంది. ఇక 294 స్థానాలకు గాను 293 స్థానాల ఫలితాలు ఇవి. మిగిలి ఒక 'ఫాల్తా' నియోజకవర్గంలో ఈనెల 21న రీపోలింగ్ జరగనుంది.

ఈ ఫలితాలు మే 04 రాత్రి 11 గంటల దాకా వెల్లడైన గణాంకాలు మాత్రమే.



## తమిళనాడు సీఎం స్టాలిన్ ఓటమి

**న్యూఢిల్లీ, మే 4 (నమస్తే ఉదయం)**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఓడిపోయారు. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన.. టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో 9వేల ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. కొళత్తూరు నుంచి వరుసగా మూడుసార్లు గెలిచిన సీఎం ఈ ఎన్నికల్లో విజయం సాధించలేకపోయారు. 1996 తర్వాత స్టాలిన్ ఓడిపోవడం ఇదే తొలిసారి. ఎన్నికల ఫలితాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ టీవీకే గెలుపు దిశగా దూసుకుపోతోంది. స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ మాత్రం ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

## మమతా బెనర్జీకి షాక్..

### భవానీపుర్‌లో ఓటమి

**కోల్‌కతా, మే 4 (నమస్తే ఉదయం)**

పశ్చిమబెంగాల్ సీఎం మమతాబెనర్జీకి షాక్! ఆమె పోటీ చేసిన భవానీపుర్ స్థానం నుంచి ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15 వేలకుపైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇక బెంగాల్‌లో భాజపా 200కుపైగా సీట్లతో ఘన విజయాన్ని సొంతం చేసుకోగా.. తృణమూల్ కాంగ్రెస్ ఇప్పటి వరకూ కేవలం 72 స్థానాల్లోనే విజయం సాధించింది. మరో 7 స్థానాల్లో ముందంజలో ఉంది. 2021లోనూ మమతా బెనర్జీని సువేందు అధికారి ఓడించిన విషయం తెలిసిందే.

## కేరళలో మూడు సీట్లు గెల్చుకున్న బిజెపి



**తిరువనంతపురం,మే4 (నమస్తే ఉదయం)**

కేరళలో పదేళ్ల తర్వాత భాజపా ఖాతా తెరచింది. నేమోం, చాతన్నూర్, కాళకూటం అసెంబ్లీ నియోజకవర్గాలను కైవసం చేసుకుంది. తమకు ఒక్క సీటు కూడా రాదని కాంగ్రెస్, సీపీఎంలు చేసిన వ్యాఖ్యలకు ఈ ఫలితాలే సమాధానమని కాషాయ పార్టీ కేరళ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ తాను పోటీ చేసిన కంజిరప్పల్లిలో మూడో స్థానంలో నిలిచారు. నేమోం స్థానంలో రాజీవ్ చంద్రశేఖర్ తన సమీప అభ్యర్థిపై 4,978 ఓట్ల తేడాతో గెలుపొందారు. చాతన్నూర్‌లో బీబీ గోపకుమార్ 4,398 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కాళకూటంలో కేంద్ర మాజీ మంత్రి వి.మురళీధరన్ 428 ఓట్ల తేడాతో గ్టటెక్కారు. కేరళ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భాజపా తొలిసారి 2016లో ఓ సీటు సాధించింది. నేమోం నియోజకవర్గం నుంచి సీనియర్ నేత రాజగోపాల్ గెలిచారు. 2021లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదు. కేరళలో మొత్తం 140 స్థానాలు ఉండగా.. తాజా ఫలితాల్లో 102 స్థానాల్లో విజయంతో యూడీఎఫ్ సెంచరీ కొట్టినట్లయ్యింది. 2021 ఎన్నికల్లో 62 స్థానాల్లో గెలిచిన ఎల్డీఎఫ్.. ఈ సారి 35కే పరిమితమైంది. ధర్మదం నుంచి పోటీ చేసిన సీఎం పినరయి విజయ్ 19,247 ఓట్ల తేడాతో గెలుపొందారు.



## అసోంలో బిజెపి హ్యాట్రిక్ విజయం

**జలుక్‌బరి నుంచి 89,000 పైచిలుకు ఓట్లతో సిఎం గెలుపు**

**గువాహటి,మే4 (నమస్తే ఉదయం)**

అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. 126 స్థానాలు ఉన్న అసోంలో బిజెపి వందకు పైగా సీట్లను గెల్చుకుని తిరుగులేదని నిరూపించింది. ఇక్కడ కాంగ్రెస్ నేత గోగోయ్ అపజయం పాలయ్యారు. ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. హిమంత సైతం తన సొంత నియోజకవర్గమైన జలుక్‌బరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 89,000 పైచిలుకు ఓట్లతో ఘన విజయం సాధించారు. కాంగ్రెస్‌కు చెందిన బిదిష నియోగ్‌కు 31,951 ఓట్లు పోలయ్యాయి. హిమంత బిశ్వ శర్మ 2015లో కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు. 2021 నుంచి అస్సాంలో బీజేపీకి కీలకనేతగా నిలిచారు. బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను వ్యతిరేకించడం, ఆదివాసీ భూములను చొరబాటుదారుల నుంచి విముక్తి కలిగించడంతో ముఖ్యమంత్రిగా అన్ని ప్రధాన వర్గాలుగా చేరువయ్యారు. ముఖ్యంగా చికెన్‌నెక్ కారిడార్‌పై బంగ్లా ప్రకటనలు తిప్పికొట్టడం, బెలూచిస్థాన్ స్వాతంత్ర పోరాటానికి మద్దతుగా నిలవడం, అసాంలో వరద నివారణ చర్యలు తీసుకోవడం వంటి చర్యల ద్వారా ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బంగ్లా చొరబాట్లకు పూర్తి అడ్డుకట్ట వేస్తామని, ఎన్ఆర్‌సీని కచ్చితంగా అమలవుతుందని ఆయన చేసిన ప్రచారం ఓటర్లను ఆకట్టుకుంది. ప్రధానమంత్రి మోదీ సైతం హిమంత్ బిశ్వ శర్మ ప్రచారానికి దన్నుగా నిలవడంతో అస్సాంలో బీజేపీ తిరుగులేని విజయాన్ని మరోసారి సొంతం చేసుకుంది.

## జర్నలిస్టుల క్రికెట్ పోటీలలో గెలుపొందిన గద్దె యాదగిరి, వర్కాల చందు జట్లను

# అభినందించిన ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్



క్రికెట్ లో మొదటి బహుమతి గెల్చుకున్న గద్దె యాదగిరి ని అభినందిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



క్రికెట్ లో ద్వితీయ బహుమతి గెలిచిన వర్కాల చందు ను అభినందిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలిసి ధన్యవాదాలు తెలుపుతున్న జర్నలిస్టు సంఘం నాయకులు మేకల దామోదర్ రెడ్డి, తదితరులు

బుద్వేల్, మే 4 (నమస్తే ఉదయం): జర్నలిస్టులు కలసి మెలసి క్రికెట్ పోటీలలో పాల్గొనడం సం తోషకరం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ అన్నారు. సోమవారం తనను కలసిన జర్నలిస్టులతో ఆయన మాట్లాడుతూ, ఐక్యమత్యమే మహా బలం అని ప్రతి జర్నలిస్టు కలసి మెలసి ఉం డాలన్నారు. ఈ నెల 1వ తేదీన శివరాంపల్లి విజయానంద్ గార్డెన్స్ లో రాజేంద్రనగర్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో సాక్షి దినపత్రిక విలేకరి గద్దె యాదగిరి నాయకత్వం వహిం చిన క్రికెట్ జట్టు ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీ ని కైవసం చేసుకుంది. ఉత్తమ బ్యాటింగ్ చేసిన గద్దె యాదగిరిని మ్యాన్ ఆఫ్ ది సీరీస్ అవార్డుతో అభినందించారు. ద్వితీయ స్థానం లో దిశ దిన పత్రిక లో రి పోర్టర్ గా పనిచేస్తున్న వర్కాల చందు నాయకత్వం వహిస్తున్న జట్టు విజయం సాదించింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వర్కాల చందు కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ను ఎమ్మెల్యేను కలసిన వారిలో జర్నలిస్టు సంఘాల నాయకులు లు మేకల దామోదర్రెడ్డి, ఏపి చారి, పి సూర్యనారాయణ, ఎం బాలసుబ్రమణ్యం, ఎం ప్రేంరాజ్, బి బాబురావు, కె నర్సింహ్మా, రాజేశ్, కోట శ్యామ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు. అందజేసి అభినందించారు.



విద్యార్థులను సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే పల్లా

## మెరిట్ సాధించిన సెయింట్ మేరీస్ విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే పల్లా

జనగామ జిల్లా ప్రతినిధి, మే 04 (నమస్తే ఉదయం): పది ఫలితాల్లో 589 మార్కులు సాధించి జనగామ జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిన సెయింట్ మేరీస్ విద్యార్థిని లగిశెట్టి స్వస్థికను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అభినందించారు. జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు నందుగల సెయింట్ మేరీస్ హై స్కూల్ పది ఫలితాల్లో విజయ దుందుభి మ్రోగించింది . లగిశెట్టి స్వస్థిక 589 మార్కులతో జనగామ జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిందని . మరో విద్యార్థిని తొడుసు తేజస్విని 581 మార్కులతో జనగామ జిల్లా టాపర్ల జాబితాలో నిలిచిందని ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జిల్లా టాపర్స్ గా నిలిచిన విద్యార్థినులను ఈ ప్రతిష్టాత్మక విజయానికి కారణమైన కరస్పాండెంట్ తుమ్మ శ్రీలత రెడ్డి , ప్రిన్సిపల్ జైమోన్ థామస్ ను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు . ఈ ప్రత్యేక విజయోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంగరాజు ప్రసాద్ , జైపాల్ రెడ్డి, రాజిరెడ్డి, క్రాంతి, నరేష్, పేరెంట్స్ లగిశెట్టి శ్రీనివాస్ , తొడుసు రత్నాకర్ పాల్గొన్నారు.




ఉప్పర్ పల్లిలోని ఎస్ వై ఆర్ స్విమ్మింగ్ పూల్

## యువకుని మరణంతో స్విమ్మింగ్ పూల్ యాజమాన్యంపై కేసు నమోదు

బుద్వేల్, మే 4 (నమస్తే ఉదయం) : ఉప్పర్ పల్లి లోని ఎస్వీఆర్ స్విమ్మింగ్ పూల్ లో ఆదివారం సాయం త్రం నీట మునిగి మరణించిన ఖాజీం తండ్రి జావీద్ ఫిర్యాదు మేరకు స్వామ్మింగ్ పూల్ యాజమాన్యం పై కేసు నమోదు చేసినట్లు రాజేంద్రనగర్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. స్విమ్మింగ్ పూల్ కు అనుమతులు ఉన్నాయా.. ఎలాంటి భద్రతా చర్యలు తీసుకుంటున్నారు అనే విషయంపై అత్తాపూర్ సర్కిల్ అధికారులకు రాయడం జరిగిందన్నారు. వారు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారన్నారు.



## మూడు రాష్ట్రాల బిజెపి గెలుపుల సంబరాలు

### హైదర్‌గూడలో సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు

రాజేంద్రనగర్, మే 4 (నమస్తే ఉదయం) పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి, అస్సాం రాష్ట్రాలలో కమలం వికసించటంతో బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రత్యేక దృష్టితో మూడు రాష్ట్రాలలో కమలం భారీ మెజార్టీతో గెలవడం పట్ల భవిష్యత్తులో తెలంగాణలో కూడా కమలం వికసిస్తుందని బిజెపి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సంబరాలలో బిజెపి నాయకులు ఎన్ మల్లారెడ్డి, ఎస్ వెంకటేష్, మేకలవనితారెడ్డి, అనురాధ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.




## కేరళలో విజయం.. తెలంగాణ కాంగ్రెస్‌కు మరింత బలం: మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, మే 4 (నమస్తే ఉదయం)**



కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఘన విజయం సాధించడం పట్ల టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది చరిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. కేరళలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, నాయకులు ప్రచారం నిర్వహించడం.. తెలంగాణ పాలన చూసి ఓట్లు వేయాలని కోరడం చాలా ప్రభావం చూపించిందన్నారు. కేరళలో విజయం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని.. మరోసారి విజయం సాధిస్తామన్న నమ్మకాన్ని కలిగించిందని వెల్లడించారు. తమిళనాడులో మెజారిటీ స్థానాలు గెలుచుకున్న టీవీకే అధినేత విజయ్‌కు అభినందనలు తెలిపారు. ఈ ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలపై ఇండియా కూటమి సమీక్ష చేసి.. మరింత బలోపేతం అయ్యేందుకు చర్యలు చేపడుతుందని తెలిపారు.


# స్వయం గణనపై ఇంటింటికి అవగాహన

### సమగ్ర జన గణనకు సహకరించండి : జస్టిస్ లక్ష్మణ్ పిలుపు

బుద్వేల్, మే 4 ,( నమస్తే ఉదయం): ఈనెల 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సమగ్ర జన గణన పై ప్రజలలో అవగాహన కల్పించడానికి జిహెచ్ఎంసి అధికారులు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పౌరులు స్వయంగా ఆన్ లైన్ లో ఏ విధంగా జన గణన చేసుకోవాలో వివరిస్తున్నారు. ఇందులో భాగంగా కాలనీలలో బస్తీలలో అపార్ట్మెంట్లో పర్యటిస్తూ సెల్ఫ్ ఎ న్యుమరేషన్ ను నిర్వహిస్తున్నారు. జిహెచ్ఎంసి అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తన బృందంతో హైదర్గూడా లక్ష్మీ రామ్ హరన్ అపార్ట్మెంట్ తదితర ప్రాంతాల్లో సోమవారం పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. హైకోర్టు సీనియర్ జడ్జి జస్టిస్ లక్ష్మణ్ స్వయం జనగణలో పాల్గొన్నారు. పౌరులంతా ఈ నెల మే 10 లోపు స్వయం గణనను పూర్తి చేయడంలో అధికారులకు సహకరించాలని జస్టిస్ లక్ష్మణ్ స్పష్టం కోరారు. సమగ్ర జనగణన ద్వారా పౌరులతోపాటు దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. ఈనెల 10 లోపు సెల్ఫ్ యాన్యుమరేషన్ ను పూర్తి చేయడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని, పౌరులకు ఏదైనా సందేహం ఉంటే తాము సహకరిస్తామని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. స్వయం జనగణనను సకాలంలో పూర్తి చేయడానికి యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు



స్వయం జనగణన లో పాల్గొన్న లక్ష్మీ రామ్ హరన్ అపార్ట్ మెంట్ వాసులు



స్వయం జనగణన లో పాల్గొన్న హై కోర్టు సీనియర్ జడ్జి జస్టిస్ లక్ష్మణ్

## రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్లే

### బండి సంజయ్

**కరీంనగర్, మే 4 (నమస్తే ఉదయం)**



ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేసేందుకు ప్రయత్నించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తమిళనాడు సీఎం స్టాలిన్‌కు ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టులాంటివని కేంద్రం హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లోనూ మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ దుకాణంలో జరిగిన కాల్పుల ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాల్సింది పోయి.. ఈ ఘటనను రాజకీయ కోణంలో చూస్తున్నారని విమర్శించారు. దుకాణం యాజమాన్యంతో మాట్లాడానని, బాధితులకు అండగా నిలవాలని కోరానని అన్నారు.

# ఆరోగ్యంగా ఉండాలనుకుంటున్నారా.... ఒక పూట చిరు ధాన్యాల ఆహారాన్ని తీసుకోవాలి

### ప్రముఖ సినీ నటులు అక్కినేని నాగార్జున

బుద్వేల్, మే 4 (నమస్తే ఉదయం) : రోజు లో ఒక పూట చిరుధాన్యాలతో తయారు చేసిన అహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని జీవించవచ్చని ప్రముఖ సినీ నటులు అక్కినేని నాగార్జున అన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ (ఐఐఎంఆర్), న్యూట్రీ హబ్ ల సహకారంతో మిల్లెట్ మార్వెల్స్ ల ఆధ్వర్యంలో సోమవారం రాజేంద్రనగర్ లోని ఐఐఎంఆర్ లో రోజుకు ఒక పూట చిరు ధాన్యాల భోజనం జాతీయ మిషన్ కు ఆయన వర్చువల్ విధానంలో మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, చిరుధాన్యాల అహారం ఆరోగ్యానికి మంచిదన్నారు. తాను చిరుధాన్యాల అహారం తీసుకోవడం ద్వారా తనకు ఉన్న మధుమేహాన్ని తగ్గించుకోగలిగానన్నారు. తన హెచ్ బి ఎ వన్ సీ ని 8.7 నుంచి 5.7 వరకు తగ్గించుకోగలిగానంటే చిరుధాన్యాల ఆహారం తీసుకోవడం ద్వారానే అని గుర్తు చేశారు. డబ్బున్న వారు, ధనవంతులు తమ ఆహారంలో చిరుధాన్యాల తో తయారు చేసే అహారం ఉం డేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారని, పేద ప్రజలు వరి నుంచి వచ్చే అన్నం తింటు మధుమేహం బారిన పడుతున్నారన్నారు. ప్రాచీన కాలం లో మన పెద్దలు చిరుధాన్యాల తో తయారయ్యే అహారాన్ని తినడం వల్ల బలిష్టంగా ఉన్నారని గుర్తు చేశారు. రోడ్డు పక్కన జొన్న రొట్టెలు తయారు చేసే వారిని ప్రోత్సహిం చాలన్నారు. అన్నం తినడాన్ని తగ్గించాల్సిన అవసరం ఉ ందన్నారు. చిరుధాన్యాలను పండించే రైతులకు మేలు చేసే విదంగా ప్రభుత్వ విధానాలు ఉండాలని, చిరుధాన్యాలను ప్రోత్సహించే కార్యక్రమాలను చేపట్టాలని అసెంబ్లీలో మాట్లా డతానన్నారు. రుచికరంగా ఉండే అహారాన్ని తీసుకోవడం చాలా మంది ఇష్టపడుతుంటారని, దాని వల్ల ఆరోగ్య సమ స్యలు వస్తున్నాయన్నారు. ప్రపంచ దేశంలో భారత దేశానికి మంచి పేరు ఉందని, మంచి నాగరికత ఉందని గుర్తు చేశారు. అమెరికా లాంటి దేశంలో చిరుధాన్యాల పట్ల అక్కడి ప్రజలు ఆసక్తి కనబరుస్తుంటే భారత్ లో మాత్రం చిరుధాన్యాల గురించి రావల్సిన స్పందన రావడం లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి సైతం చిరుధాన్యాలను ప్రోత్సహించాలని అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని గుర్తు చేశారు. మా ఇంట్లో కూడా ఇక మీదట ఒక పూట చిరుధాన్యాలతో తయారయ్యే ఆహారాన్ని తిందాం అని తీర్మానించుకున్నామన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ సి తారా సత్యవతి మాట్లాడుతూ, చిన్నపాటి జీవితాన్ని సంతోషంగా జీవించాలంటే ప్రతి రోజు ఒక పూట చిరుధాన్యాలతో తయారయ్యే అహార పదార్థాలను తీసుకోవడం మంచిదన్నారు. రాజేంద్రనగర్ లోని ఐఐఎంఆర్ లో తొమ్మిది రకాల చిరుధాన్యాలపై పరిశోధనలు చేసి వాటి ద్వారా వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేస్తున్నామన్నారు. మనం చిరుధాన్యాలు తింటే రైతులకు కూడా మేలు చేసినవారమౌతామన్నారు. అహారమే ఆరోగ్యం అని ప్రతి ఒక్కరు మరో ముగ్గురికి చిరుధాన్యాల అహారాన్ని తినడం ద్వారా కలిగే లాభాలను వివరిస్తే ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతమైన జీవితాన్ని జీవించడానికి అవకాశం కల్పించిన వారమౌతామన్నారు. ఈ కార్యక్రమంలో న్యూట్రీహబ్ సీఈఓ డాక్టర్ జె స్టాన్లీ, మిల్లెట్ మార్వెల్స్ వ్యవస్థాపకులు డాక్టర్ భరత్ రెడ్డి, విశ్రాంత ఇంజనీరు శ్యాంప్రసాద్ రెడ్డి, ఐఐఎంఆర్ కు చెందిన డాక్టర్ వీరేశ్ ఎస్ వాలి, వి. సందీప్ కుమార్. డాక్టర్ వేముల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చిరు ధాన్యాల పరిశోధన సంస్థ లో జరిగిన కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, ఐ ఐ ఎం ఆర్ డైరెక్టర్ డాక్టర్ సి తారా సత్యవతి, డాక్టర్ భరత్ రెడ్డి తదితరులు




వర్చువల్ గా మాట్లాడిన ప్రముఖ సినీ నటులు అక్కినేని నాగార్జున

## ఓఆర్ఆర్‌పై వాహనాలు నిలపడం నేరం

### బ్రేక్‌డౌన్ అయినప్పుడు 14449కు పోన్ చేయండి

### వాహనదారులకు కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరిక

**హైదరాబాద్ మే 4 (నమస్తే ఉదయం)**

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ కీలక సూచన చేశారు. ఇటీవల కాలంలో ఆగి ఉన్న వాహనాలను వెనుక నుంచి వేగంగా వచ్చే వాహనాలు ఢీకొట్టడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను నివారించడానికి పలు సూచనలు చేశారు. ఈ మేరకు సజ్జనార్ ఓ ప్రకటన విడుదల చేశారు. వాహనాల బ్రేక్ డౌన్, మెడికల్ ఎమర్జెన్సీ వంటి బలమైన కారణాలు ఉంటే తప్ప, సెల్ఫీలు దిగడానికి లేదా విశ్రాంతి తీసుకోవడానికి వాహనాలను రోడ్డు పక్కన నిలపడం చట్టరీత్యా నేరమని.. అత్యంత ప్రమాదకరమని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఒకవేళ మీ వాహనం ఆగిపోతే, తక్షణమే 14449 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. వీరు మీకు తగిన సహాయం అందించడమే కాకుండా, ఇతర వాహనదారులను అప్రమత్తం చేసే ఏర్పాట్లు చేస్తారని తెలిపారు.



# ఉప్పర్‌పల్లిలో బిజెపి విజయోత్సవ సంబరాలు

### తెలంగాణలో బిజెపి గెలుపు ఖాయం: బొక్క బాల్ రెడ్డి

రాజేంద్రనగర్, మే 4 ( నమస్తే ఉదయం) అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హైదర్‌గూడ డివిజన్‌లో లోగల ఉప్పరపల్లిలో బీజేపీ శ్రేణులు ఘన విజయోత్సవాలు జరుపుకున్నారు. సోమవారం పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన అద్భుత విజయాలను పురస్కరించుకుని ఉప్పర్‌పల్లి లోని బీజేపీ కార్యాలయం వద్ద సంబరాలు మిన్నంటాయి.బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి మిఠాయి పంచుకున్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ కి, దేశ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న హోంమంత్రి అమిత్ షా కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో నెక్స్ట్ తెలంగాణపై బిజెపి గురి పెడుతుందన్నారు. ఈ విజయం దేశవ్యాప్తంగా బీజేపీపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని, ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా కాషాయ జెండా ఎగురవేస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా బిజెపి ఇన్చార్జ్ బొక్క బాల్ రెడ్డితో పాటు బిజెపి సీనియర్ నాయకులు సులిగే విఠల్, పెద్ద బొక్కబాల్ రెడ్డి,గోనె మోహన్ రెడ్డి, గోనె శ్రీకాంత్ రెడ్డి,రవీందర్ రెడ్డి, పవన్ (డివిజన్ జనరల్ సెక్రెటరీ), పలుగుచెరువు నరేందర్, లింగాల రాకేష్, కరుణాకర్ గౌడ్, ఆదిరాల కిరణ్, విశాల్, సాయి, సిద్దు మరియు ఇతర కార్యకర్తలు.ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే మా లక్ష్యం. అని బిజెపి నాయకులు బొక్క బాల్ రెడ్డి అన్నారు.



## బిజెపిపై నమ్మకంతో మూడు రాష్ట్రాల్లో కమలం విజయం:తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, మే 4 ( నమస్తే ఉదయం) మూడు రాష్ట్రాల్లో కమలం వికాసం తో రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్ బిజెపి కార్యాలయం వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మైలార్ దేవుపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .పుదుచ్చేరి, అస్సాం ,పశ్చిమబెంగాల్ మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధించి విజయ డంకా మోగించిన భారతీయ జనతా పార్టీ విజయోత్సవ సంబరాలు కాటేదాన్ కార్యాలయం వద్ద అంబారాన్ని అంటాయి మిఠాయిలు పంచుకొని బాణాసంచా పేల్చి కార్యకర్తల కోలాహలం మధ్య సంబరాలు జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రావుల భాస్కర్,సంతోష్ గౌడ్, నవారు మురళి రెడ్డి,నర్సిరెడ్డి, రమణ గుప్తా, బుచ్చిరెడ్డి, ఎల్వి రెడ్డి, పృథ్వీరాజ్,తలారి చిన్న, శ్రీకాంత్ రెడ్డి, రమేష్, బొమ్మరాజు నరసింహ, మధుసూదన్ రెడ్డి ,శంకర్ రెడ్డి, సురేష్ యాదవ్ ,రాజ్ కుమార్ , రామారావు ,శేఖర్, కొవ్వాకుల బాబురావు అడికె శివ ,శేఖర్ ,అంజమ్మ, భారతి భూషణ్, రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న సీనియర్ నాయకులు ఏం భీమ్ రెడ్డి

కొత్తకోట, మే 4 (నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలో రాయల్ ఫంక్షన్ హాల్ లో రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఎండి అఖిల్ గా సోదరుడు ఎండి అబ్దుల్ వివాహ ఒలిమా వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి , సర్పంచ్ ఎం శ్రీనివాసులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూలమల్ల యుగందర్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ బి రాములు , మాజీ కో-ఆపరేటివ్ సభ్యులు మూలమల్ల చక్రగిరివర్ధన్ రెడ్డి ఉప సర్పంచ్ యం.డి తహెర్ ,మాజీ ఉప సర్పంచ్ కావాలి జగతి ,మాజీ రైతు కోఆర్డినేట్ సభ్యులు మూలముల్ల విక్రమ్ సింహా రెడ్డి , వార్డు సభ్యులు ఎం డి గఫార్ ,మోహన్ బాబు,మాజీ వార్డు సభ్యులు అబ్దుల్ వహీద్, ఎండి అన్వర్, భరత్ యాదవ్, బి.జయరాజ్ నాయకులు రాంప్రసాద్ ,బి.సంపత్ కుమార్ రెడ్డి, బి.సత్యనారయణ రెడ్డి, ముజీబ్ రహమన్, రఘువర్ధన్ రెడ్డి, మున్నూరు రఘు, ముఖ్రం జా, టైలర్ కృష్ణ, మోట్లంపల్లి కురుమన్న,బి.శ్రీనివాసులు,ఎం.కురుమన్న, బుజ్జి (మోహన్ కుమార్) బి.లోకన్న, రహీం, నరసింహ ,ఇస్మాయిల్ భాష, ఏం రాజు, మహ్మద్ హనీఫ్ లు పాల్గొన్నారు.

## నిమ్స్ ఆసుపత్రికి తాగునీటి సరఫరా పై స్పష్టీకరణ:

హైదరాబాద్, మే 4(నమస్తే ఉదయం)నిమ్స్ ఆసుపత్రికి బంజారాహిల్స్ జీఎల్ఎస్ఆర్ నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 300 ఎంఎం డ యా గల ఫీడర్ ద్వారా నీటి సరఫరా జరుగుతోంది.ఆసుపత్రి ప్రాంగణంలో రెండు 100 మిల్లీమీటర్ల బల్క్ కనెక్షన్లు వేర్వేరుసంపులకుఅనుసంధానించబడ్డాయి. ఈ సరఫరా ఏడాది పొడవునా 24 గంటలపాటు నిరంతరంగా కొనసాగుతోంది.జలమండలి తరఫున ఎలాంటి వాల్వ్ ఆపరేషన్లు నిర్వహించడం లేదు. ప్రస్తుతం బంజారాహిల్స్ లోని రిజర్వాయర్ (జీఎల్ఎస్ఆర్)లో నీటి మట్టం తగిన స్థాయిలో ఉంది.ఆసుపత్రి ప్రాంగణంలో నీటి వినియోగం నిర్వహణను నిమ్స్ అధికారులు వారి అవసరాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నారు. అంతర్గత పంపిణీ వ్యవస్థ కూడా వారి ఆధీనంలోనే ఉంది.నిమ్స్ ఆసుపత్రికి తాగునీటి సరఫరా సాధారణంగా కొనసాగుతోందని, సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని జలమండలి స్పష్టం చేస్తోంది.



# పచ్చిరొట్ట ఎరువుల వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలి

### శాస్త్రవేత్తలు డాక్టర్ శాంతి, డాక్టర్ గీత

సంగారెడ్డి, మే 4 (నమస్తే ఉదయం) సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్లమాచనూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదులోని రాజేంద్రనగర్‌లో గల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి శాస్త్రవేత్తలు డా. ఎం. శాంతి, డా. అమరపల్లి గీత హాజరయ్యారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుల వినియోగంపై రైతులు దృష్టి సారించాలని కోరారు. పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు వ్యవసాయ శాఖ వద్ద, విశ్వవిద్యాలయంలోఅందుబాటులో ఉన్నాయని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువుల వాడటంతో భూములు సారవంతం కావడంతో పాటు దిగబడి పెరిగేందుకు కావాల్సిన విధంగా భూములు తయారు అవుతాయని వాళ్ళు తెలిపారు. అలాగే పంటలకు కావలసిన నాణ్యమైన విత్తనాలు కేవలం విశ్వవిద్యాలయం వద్ద, నమ్మకమైన డీలర్ల వద్ద కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో రైతులతో మాట్లాడిన శాస్త్రవేత్తలు, అధిక దిగుబడి , నాణ్యత సాధించేందుకు ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విచక్షణ రహితంగా అధిక ఎరువులు వాడటం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. సమతుల ఎరువుల వినియోగం, ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, సమగ్ర పంట నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు.రైతులు తమ సాగులో ఎదురవుతున్న సమస్యలను శాస్త్రవేత్తలతో చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలు వేసుకోవాలని, సరైన ఎరువుల వినియోగం పెరిగితే మేలని శాస్త్రవేత్తలు సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ అంబటి యాదయ్య, వ్యవసాయ విస్తరణాధికారి ఎన్ మనీషా, గుండ్లమాచ ఉప సర్పంచ్ బి. శ్రీ హరి, జి. శంకర్, చింతలచెరువు సర్పంచ్ మమతా శివకుమార్, ఉప సర్పంచ్ ఎ. భాస్కర్, కొత్తగూడెం సర్పంచ్ మాధవి రమేష్ నాయక్, నాగరం సర్పంచ్ వీ. వీరేశ్, శార్ఖాన్‌పల్లి సర్పంచ్ లక్ష్మిశ్రీను పాల్గొన్నారు.



## నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకుందాం

### ఉద్యాన విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండా రాజిరెడ్డి



గద్వాల జిల్లా ప్రతినిధి, మే 4 (నమస్తే ఉదయం) శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం- వ్యవసాయ శాఖ నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వారం కార్యక్రమంలో నేల ఆరోగ్య పరిరక్షణ సమతుల్య ఎరువుల యాజమాన్యం ప్రకృతి వ్యవసాయం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండా రాజిరెడ్డి మాట్లాడుతూ.. నేల ఆరోగ్యం చాలా ముఖ్యమని ఈ మధ్యకాలంలో అధికంగా రసాయన ఎరువులను వాడి నేల సారాన్ని తగ్గిస్తున్నారని తెలిపారు. పూర్తిగా రసాయన ఎరువులపై ఆధారపడకుండా సేంద్రీయ సమతుల్య పోషక ఎరువుల యాజమాన్యాన్ని పాటించాలని వివరించారు. ముఖ్యంగా లెగ్యూమ్ జాతి పంటలను ప్రధాన పంటలలో అంతర పంటలుగా వేయాలని అదేవిధంగా పచ్చి రొట్టెను పెంచి భూసారాన్ని నేల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. ఉద్యాన పంటలలో అనువైన ఇతర పంటలను అంతర పంటలుగా వేసుకుని నేల ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించుకోవచ్చుని పేర్కొన్నారు. జీవ మనుగడకు మృత్తిక ఎంతో అవసరమని, నేలను కాపాడుకోవలసిన బాధ్యత అందరిది అని తెలిపారు. ముఖ్యంగా రైతులు భూసార పరీక్షను నిర్వహించిన తర్వాతనే పంటలకు అవసరమైన మేర మాత్రమే ఎరువులను అందించాలని కోరారు.అనవసరంగా ఎరువులను వాడడం వలన రైతులకు ఆర్థికంగా నష్టంతో పాటు పర్యావరణానికి ఎంతో ఇబ్బందులు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మృత్తిక శాస్త్రవేత్త,లి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ , ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ )లో ప్రిన్సిపల్ సైంటిస్ట్ గా పని చేస్తున్న డాక్టర్ బ్రజేంద్ర పర్మార్ (ఐతీ. దీఖీయవఅంతీఖ ౹ఖతీఖతీ) హాజరై నేల స్వభావం వాటి రకాల గురించి వివరించారు. అదే విధంగా రైతులకు ఎంతగానో ఉపయోగపడే తక్కువ ఖర్చుతో తయారుచేసిన భూసార పరీక్షల కిట్టును వివరించారు. ఇది రైతులకు అందుబాటులో ఉండే విధంగా రైతులు అందరూ తమ పొలంలో చాలా సులువుగా భూసార పరీక్షలను నిర్వహించుకునే విధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్ అసోసియేట్ డీన్ డాక్టర్ పి ప్రశాంత్ ప్రొఫెసర్ డాక్టర్ పూర్ణిమ మిశ్రా, సిఎన్ఆర్ సంతోషిని, మమత, మానస, డాక్టర్ నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.



## జలమండలిలో 17 మంది ఉద్యోగులు పదవీ విరమణ

ఖైరతాబాద్, మే 4 ( నమస్తే ఉదయం) జలమండలిలో 17 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరిలో ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ శ్రీధర్ తో పాటు ఇతర ఉద్యోగులు ఉన్నారు. బోర్డులో వివిధ స్థాయిల్లో పని చేస్తూ రిటైర్ అయిన వీరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో నాణ్యమైన సమయం గడపాలని, జీవితం సంతోషంగా ఉండాలని వారు ఆకాక్షించారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాల్ని చెక్కు రూపంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం సురేష్, ఉద్యోగులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# వలస కార్మికుల బిడ్డల బాధ్యత మనదే సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్

### దేశంలోనే తొలిసారిగా 'వర్క్ సైట్ స్కూల్ ' ప్రారంభించిన సైబరాబాద్ సీపీ, సీఎంసీ కమిషనర్

### నిర్మాణ రంగ కార్మికుల పిల్లల కోసం అక్షర దీపం నార్సింగిలో వినూత్న పాఠశాల ప్రారంభం

సైబరాబాద్(నార్సింగి) : మే 4,(నమస్తే ఉదయం) నిర్మాణ రంగంలో శ్రమిస్తున్న వలస కార్మికుల పిల్లల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా సైబరాబాద్ పోలీస్ రాజపుష్ప ప్రాపర్టీస్ వినూత్న ముందడుగు వేశాయి. నార్సింగిలోని రాజపుష్ప లేబర్ క్యాంప్‌లో దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన "వర్క్ సైట్ స్కూల్ ను" సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ సీఎంసీ కమిషనర్ సృజన ప్రారంభించారు. తెలంగాణ విద్యాశాఖ, మున్సిపల్ శాఖ, రాజపుష్ప ప్రాపర్టీస్ సంయుక్త భాగస్వామ్యంతో ఈ పాఠశాల రూపుదిద్దుకుంది. ఈ సందర్భంగా సీపీ రమేష్ మాట్లాడుతూ పిల్లలే దేశానికి ఆస్తి అన్నారు. తెలంగాణా అభివృద్ధిలో వలస కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. లేబర్ క్యాంపుల్లో పిల్లలు సరైన మార్గదర్శనం లేక పెడదోవ పట్టే ప్రమాదం ఉందని, వారికి రక్షణతో కూడిన విద్యా వాతావరణం కల్పించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా వారి మాతృభాషలోనే విద్యాబోధన చేయడం వల్ల ఫలితాలు బాగుంటాయని సూచించారు. సైబరాబాద్ పరిధిలోని 100కు పైగా లేబర్ క్యాంపుల్లో ఉన్న వేలాది మంది పిల్లలకు విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సీఎంసీ కమిషనర్ సృజన మాట్లాడుతూ నగరాభివృద్ధి అంటే కేవలం రోడ్లు వేయడమే కాదని కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కూడా అందులో భాగమేనని తెలిపారు. ఈ స్కూల్ కార్యక్రమాన్ని ఒక రోజుకు పరిమితం చేయకుండా శాశ్వత వ్యవస్థగా మారుస్తామని పిల్లల భద్రత కోసం ప్రత్యేక కేర్ టేకర్లను ఏర్పాటు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. రాజపుష్ప ఫౌండేషన్ ప్రతినిధి పుష్పలీల మాట్లాడుతూ ప్రస్తుతం జార్ఖండ్, ఒడిశా, యూపీ, అస్సాం రాష్ట్రాలకు చెందిన 58 మంది పిల్లలతో ఈ కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. వీరి కోసం విద్యాశాఖ నుండి ఒకరు, తమ సంస్థ తరపున ఒక మహిళా టీచర్‌ను కేటాయించినట్లు వివరించారు. రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి సుశీంద్ర రావు మాట్లాడుతూ సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా ప్రతి బిడ్డకు విద్యా హక్కు కల్పిస్తామని, అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజనం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, కూకట్‌పల్లి ఏడీసీపీ సుదర్శన్, రాజపుష్ప ఎండి మహేందర్ రెడ్డి, నార్సింగి ఎస్‌హెచ్ఓ హరికృష్ణా రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.




# ప్రజావాణిలో స్వీకరించిన వినతులను అధికారులు సత్వరంగా పరిష్కరించాలి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 4 ( నమస్తే ఉదయం) ప్రజావాణికి(89)ఫిర్యాదులు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (89) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ-- 24, ఇతర శాఖలు -- 65, మొత్తం 89 దరఖస్తులు అందాయి.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నుండి ప్రారంభమైన రైతు వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని వివరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా జనాభా గణన-2027 కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయగణన ఆన్ లైన్ పోర్టల్ (ఎవ.ఎవఅంబం.స్త్రశీజ.ఱఅ) వెబ్ సైట్ ను సందర్శించి సెల్ఫ్ డిక్లరేషన్ ఐడి పొందాలని, ఏప్రిల్ 26 నుండి ప్రారంభమయిన ఈ స్వీయగణన కార్యక్రమం మే 10 వరకు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ స్వీయ గణన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేయాలని అన్నారు. స్వీయ గణన లో గుర్తించబడిన ఉద్యోగులు సర్వే నిమిత్తం ఇంటికి వచ్చినపుడు మీ ఐడి వివరాలు తెలియపరచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 4 (నమస్తే ఉదయం) "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, సోమవారం కేటిదొడ్డి మండలంలోని కుచినెర్ల, చింతలకుంట, గువ్వలదిన్నె, ఇర్కిచేడు, కేటి దొడ్డి గ్రామాలలోని రైతు వేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారం నిర్వహించారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి రాజవర్ధన్ రెడ్డి సాగు భూమి ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, వినియోగదారులు కోరుకునే సన్నరకాల సాగు వంటి వివరాలపై రైతులకు అవగాహన కల్పంచారు. అలాగే అధిక సాంద్రత పత్తి, వాటి లాభాలు, యాజమాన్య పద్ధతులు, పంట మార్పిడి, పురుగు మందుల పిచికారి విధానం గురించి వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆయిల్ పామ్ సాగు చేపట్టడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. మట్టి పరీక్ష ఫలితాల పంపిణీ కార్యక్రమం అనంతరం రైతులకు మృదా పరీక్ష (రాశీఱశ్రీ ంవర్) ఫలితాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా, వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల వినియోగంపై అవగాహన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కుర్వ హన్మంతు, మండల రెవెన్యూ అధికారి కరుణాకర్, ఎంపీడీవో రమణరావు, మండల విద్యాధికారి , ఎస్ఐ శ్రీనివాసులు వ్యవసాయ విస్తరణ అధికారులు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.



## పశ్చిమ బెంగాల్‌లో బిజెపి ఘన విజయం... జీహెచ్‌ఎంసీ ఎన్నికలే తరువాయి

### బీజేపీ సీనియర్ నేత కంచి మహేందర్ ధీమా

కూకట్ పల్లి, మే 4 (నమస్తే ఉదయం) పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయాన్ని చారిత్రాత్మక మలుపుగా అభివర్ణిస్తూ, పార్టీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "బెంగాల్‌లో సాధించిన విజయంతో దేశ రాజకీయ దిశ మారింది. అదే జోష్‌తో ఇప్పుడు మా లక్ష్యంగా జీహెచ్‌ఎంసీ ఎన్నికలని స్పష్టం చేశారు. ఫతేనగర్ డివిజన్‌లో ఆయన ఆధ్వర్యంలో జరిగిన సంబరాలు ఉత్సాహంగా సాగాయి. పార్టీ కార్యకర్తలు భారీగా చేరుకుని క్రాకర్స్ కాల్చుతూ, ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ, "బెంగాల్‌లో చూపించిన ప్రజా మద్దతు జిహెచ్ఎంసి లోనూ పునరావృతమవుతుంది. ఫతేనగర్ డివిజన్ సహా మొత్తం హైదరాబాద్‌లో బీజేపీ విజయం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానీష్, రమేష్, గుప్తా, ఉష, దినేష్, చింటూ, మహాలక్ష్మి, గోపాల్, దశరత్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సంబరాల మధ్య కాషాయ శక్తి మరింత బలపడుతోందని నాయకులు పేర్కొన్నారు.

# భాషిత జూనియర్ కాలేజ్ అక్రమ కార్యకలాపాలపై అధికారులకు ఎన్ఎస్‌యుఐ గట్టి హెచ్చరిక

### ఏదైనా ప్రమాదం జరిగాకే అధికారులు మేల్కొంటారా

### అక్రమ క్యాంపస్ పై వెంటనే తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

### ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గొల్ల జాన్



కూకట్ పల్లి, మే 4 (నమస్తే ఉదయం) భాషిత జూనియర్ కాలేజ్ అక్రమంగా క్యాంపస్ నిర్వహిస్తూ, వందలాది మంది విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్న విషయంపై జిల్లా పరిపాలన నిర్లక్ష్యాన్ని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు మరోసారి ఫిర్యాదు సమర్పించిన ఆయన, అక్రమంగా నడుస్తున్న క్యాంపస్‌ను వెంటనే సీజ్ చేసి, కాలేజ్ యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా కలెక్టర్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి, ఇతర సంబంధిత విభాగాలకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకెన్ని ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకుంటారు? ఏదైనా ప్రమాదం జరిగాకే అధికారులు మేల్కొంటారా? అని గొల్ల జాన్ ప్రశ్నించారు. కాలేజ్ యాజమాన్యం ఫైర్ సేఫ్టీ నిబంధనలు, అవసరమైన అనుమతులు సహా అనేక నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నప్పటికీ, రాజకీయ పరిరక్షణతో, పరిపాలనా నిర్లక్ష్యంతో కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. పరిపాలనా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆయన హెచ్చరించారు.ఈ తీవ్రమైన సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేస్తే ఎన్ ఎస్ యు ఐ మౌనంగా ఉండదని, విద్యార్థుల భద్రత కోసం రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తాం అని అన్నారు. అక్రమ క్యాంపస్‌పై వెంటనే తనిఖీలు చేసి మూసివేయాలి, కాలేజ్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి, చర్యలు తీసుకోని బాధ్య అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే ఎన్ ఎస్ యు ఐ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని గొల్ల జాన్ స్పష్టం చేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733